# పేద ప్రజలకు అండ..బీఆర్ఎస్ జెండా

**ఎన్టీఆర్‌నగర్‌లో ఇంటింటి ప్రచారంలో విప్ గాంధీ**

శేరిలింగంపల్లి, నవంబర్ 13: భారీ మెజారిటీతో గెలిచి మరోసారి శేరిలింగంపల్లిలో బీఆర్ఎస్ జెండా ఎగరవేస్తామని స్థానిక ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. ఆదివారం గచ్చిబౌలి డివిజన్ గోపన్‌పల్లి ఎన్టీఆర్‌నగర్ కాలనీలో ఇంటింటి బీఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యక్రమాన్ని ఆయన స్థానిక మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి నిర్వహించారు. స్థానికంగా ఉన్న నల్ల పోచమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్‌నగర్ కాలనీలో ఇంటింటికీ విస్తృతంగా ప్రచారం నిర్వహించి కారు గుర్తుకే ఓటేసి బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు. పేద ప్రజలకు అండగా నిలబడే పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని అన్నారు. ఎల్లప్పుడు బీఆర్ఎస్ జెండా పేదలకు అండగా నిలుస్తుందన్నారు. మరోసారి బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చి హ్యాట్రిక్ సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. భారీ మెజారిటీతో బీఆర్ఎస్ శేరిలింగంపల్లిలోను విజయం సాధిస్తుందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నీరుడి గణేశ్ ముదిరాజ్, మంత్రి ప్రగడ సత్యనారాయణ, రాజు ముదిరాజ్, అనిల్, విజయ్ భాస్కర్, చెన్నంరాజులతో పాటు మహిళ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



మాజీ కార్పొరేటర్ సాయిబాబా, ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే గాంధీ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన గోపన్‌పల్లికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన యువకులు



గోపన్‌పల్లి ఎన్టీఆర్‌నగర్‌లో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో స్థానిక మహిళతో కరచాలనం చేస్తున్న విప్ గాంధీ

**అందరిచూపు బీఆర్ఎస్ వైపు..**

పార్టీలకు అతీతంగా నేడు యువత పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ప్రభుత్వవిప్ అరెకపూడి గాంధీ అన్నారు. బీఆర్ఎస్ నాయకుడు వేణుగోపాల్ అధ్వర్యంలో మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, ప్రభుత్వవిప్ అరెకపూడి గాంధీ సమక్షంలో గోపన్‌పల్లికి చెందిన పలువురు కాంగ్రెస్, బీజేపీ పార్టీల యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి స్వాగతం పలికారు. అనంతరం మాట్లాడుతూ.. కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలు, కేటీఆర్ సహకారంతో శేరిలింగంపల్లి చేపడుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై అనేక మంది వివిధ పార్టీల నుంచి నేడు బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకుంటున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన ఇతర పార్టీల ముఖ్యనాయకులు శ్రీను, నాగేంద్ర, నరేశ్, కిశోర్, రాజు, మనోజ్, హరి, నాగరాజు, చంద్రశేఖర్, మణికంఠ, వినయ్, తిరుపతిలతో పలువురు నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రజల మద్దతే నా బలం..

**• బీఆర్ఎస్ అభ్యర్థి గాంధీకి మద్దతుగా సగర , మున్నూరు కాపు సంఘాల ఏకగ్రీవ తీర్మానాలు**

మియాపూర్, నవంబర్ 13 : నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం తాను పని చేశానని వారి అండదండలే తనకు వెయ్యి ఏనుగుల బలాన్నిస్తున్నాయని శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి అరెకపూడి గాంధీ అన్నారు. కుల మత ప్రాంతాలకు అతీతంగా సకల జనులు తనను ఆదరిస్తున్న తీరు పట్ల ఎంతో సంతోషమని, రాబోయే అయిదేండ్లు వారి సేవలోనే తరిస్తానన్నారు. వివేకానందనగర్ డివిజన్ వెంకటేశ్వర నగర్ సగర సంఘం, ఇదే కాలనీకి చెందిన మున్నూరు కాపు సంఘం నేతలు మాజీ కార్పొరేటర్ రంగారావుతో కలిసి అభ్యర్థి గాంధీని ఆయన నివాసంలో సోమవారం కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికలలో తమ సంఘాల సంపూర్ణ మద్దతు గాంధీకే అందిస్తామని తెలిపారు. ఈ మేరకు ఆయా సంఘాల ఏకగ్రీవ తీర్మాన కాపీలను గాంధీకి అందించారు. అనంతరం అభ్యర్థి గాంధీ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో వేలాది కోట్ల నిధులతో చేసిన అభివృద్ధి ఫలాల ప్రజలకు అందాయని, ఫలితంగా ఎంతో సంతృప్తితో ఉన్న ప్రజలంతా తిరిగి బీఆర్ఎస్‌కే అధికారం అందిస్తామని ముక్త కంఠంతో నినదిస్తున్నారన్నారు. ప్రజల ఆదరాభిమానాలను ఎన్నటికీ మరువనని, సేవతో వారి ఋణం తీర్చుకుంటానని గాంధీ స్పష్టం చేశారు. వందలాది కోట్ల విలువ చేసే భూములను ఆయా సంఘాలకు ఆత్మగౌరవ భవనాల నిమిత్తం ప్రభుత్వం అందించిందని గుర్తు చేశారు. రాష్ట్ర , నియోజకవర్గ అభివృద్ధి కేవలం బీఆర్ఎస్‌తోనే సాధ్యమని ఆ విశ్వాసం ప్రజలలో అత్యంత బలంగా ఉన్నదని అరెకపూడి గాంధీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు, ఆయా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే గాంధీకి మద్దతు తెలుపుతున్న సగర సంఘం ప్రతినిధులు




ఎమ్మెల్యే గాంధీకి మద్దతు తెలుపుతున్న మున్నూరు కాపు సంఘం నేతలు

## బీఆర్ఎస్‌లో జోష్ నింపుతున్న చేరికలు

మియాపూర్, నవంబర్ 13 : అభివృద్ధి, సంక్షేమదాయక పాలనను చూసే బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి చేరికలు కొనసాగుతున్నాయని శేరిలింగంపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. సోమవారం మియాపూర్ డివిజన్ పరిధిలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అన్వర్ షరీఫ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్, బీజేపీలకు చెందిన నాయకులు, యువతను ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ శ్రీకాంత్‌తో కలిసి కండువలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ పాలనలో కొనసాగుతున్నఅభివృద్ధి, సంక్షేమదాయక పాలనను చూసి ఇతర పార్టీల నుంచి చేరికలు కొనసాగుతున్నాయన్నారు. ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఏర్పాటుకు ప్రజలు పూర్తి మద్దతుని చేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మియాపూర్ డివిజన్ వాసులు పాల్గొన్నారు.



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే గాంధీ

## ఇంటింటి ప్రచారం..

కొండాపూర్, నవంబర్ 13 : అభివృద్ధి, సంక్షేమాలతో దూసుకుపోతున్న బీఆర్ఎస్ పార్టీని మరోసారి ఆదరించాలని కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ షేక్ హమీద్ పటేల్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శేరిలింగంపల్లి అభ్యర్థి అరెకపూడి గాంధీకి మద్దతుగా సోమవారం డివిజన్ పరిధిలో ఆయన ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రజా సంక్షేమం, అభివృద్ధిలలో అన్ని వర్గాలను సమానంగా ఆదరిస్తూ, దూసుకుపోతున్న బీఆర్ఎస్‌ను ముచ్చటగా మూడోసారి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




కొండాపూర్ డివిజన్‌లో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న కార్పొరేటర్ హమీద్ పటేల్

## ఎన్నికల పరిశీలకురాలిగా శిల్పా గుప్తా..

**మరో ఇద్దరు పరిశీలకుల నియామకం**



శిల్పా గుప్తా




అజీత్ సింగ్ జాదవ్



జనార్ధన్

మియాపూర్, నవంబర్ 13 : ఈ నెల 30 వ తేదీన జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గానికి ఎన్నికల సంఘం పరిశీలకులను నియమించింది. కాగా నియోజకవర్గ ఎన్నికల సాధారణ పరిశీలకురాలిగా ఐఏఎస్ అధికారిణి శిల్పా గుప్తా, వ్యయ పరిశీలకులుగా ఐఆర్ఎస్ అధికారి జనార్ధన్, పోలీసు పరిశీలకులుగా ఐపీఎస్ అధికారి అజీత్ సింగ్ జాదవ్‌లు నియామకమయ్యారు. ఎన్నికల ప్రక్రియ సహా ఇతర సంబంధిత అంశాలపై అభ్యర్థులకు ఏర్పడే సందేహాల నివృత్తి నిమిత్తం సాధారణ పరిశీలకులైన శిల్పా గుప్తా ప్రతి సోమ, బుధ, శనివారాలలో ఉదయం 11-12 గంటల ప్రాంతంలో నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి(ఆర్‌వో) కార్యాలయంలో అందుబాటులో ఉంటారు. 7842404999 నంబరులో శిల్పా గుప్తా అందుబాటులో ఉంటారని నియోజకవర్గ ఎన్నికల అధికారి శ్రీనివాసరెడ్డి సోమవారం తెలిపారు. వ్యయ పరిశీలకులు జనార్దన్ 9030162777, పోలీసు పరిశీలకులు అజీత్ సింగ్ జాదవ్ 7842173999 నంబర్లలో ఎన్నికలకు సంబంధించిన ఎటువంటి సమాచారాన్నయినా తెలియపరచవచ్చునన్నారు.

## ఐదు నామినేషన్ల తిరస్కరణ

**55 నామినేషన్లకు ఆమోదం**

మియాపూర్, నవంబర్ 13 : శేరిలింగంపల్లి నియోజకవర్గ శాసన సభ్యత్వానికి దాఖలైన నామినేషన్ల పరిశీలన ప్రక్రియ సోమవారం ఇక్కడి రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ముగిసింది. ప్రధాన పార్టీలు సహా స్వతంత్ర అభ్యర్థుల ద్వారా మొత్తం 61 సెట్ల నామినేషన్లు గడువులోగా దాఖలయ్యాయి. వీటిపై సోమవారం ఆర్‌వో కార్యాలయంలో ఆర్‌వో శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో క్షుణ్ణమైన పరిశీలన చేపట్టారు. వాటిలో నిబంధనలకు అనుగుణంగాలేని 5 నామినేషన్లను అధికారులు తిరస్కరించారు. కాగా 55నామినేషన్లకు ఆమోదం తెలిపారు. ఈ ప్రక్రియలో భాగంగా బుధవారం నాడు నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియను అధికారులు నిర్వహించనున్నారు.

## ఓటు హక్కును వినియోగించుకోవాలి



ఓటు హక్కుపై అవగాహన కల్పించేందుకు కరపత్రాలను చూపుతున్న ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్, హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ తదితరులు

మాదాపూర్, నవంబర్ 13: ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అనేది ఎంతో కీలకమని, రానున్న ఎన్నికల్లో ప్రతి ఒకరు తమ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకొని అత్యధిక ఓటింగ్ శాతం నమోదయ్యేందుకు కృషి చేయాలని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ అన్నారు. హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని హుడా కాలనీలో సోమవారం హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ విచ్చేసి హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్‌తో పాటు ఫౌండేషన్ సభ్యులతో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో హోప్ ఫౌండేషన్ సభ్యులు మారం వెంకట్, శంకర్, షర్ఫుద్దీన్, నక్కా శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించుకుందాం..



నిరంతరం నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటు పడే బీఆర్ఎస్ అభ్యర్థి అరెకపూడి గాంధీని అధిక మెజార్టీతో గెలిపించుకోవాలని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్ పిలుపునిచ్చారు. డివిజన్ పరిధిలోని దత్తాత్రేయ కాలనీలో కాలనీ వాసులతో కార్పొరేటర్ సోమవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు.

– మియాపూర్, నవంబర్ 13